మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం
17 సెప్టెంబర్ 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

# కేశవరెడ్డి దంపతుల తులాభారం. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు

**సత్తుపల్లి సెప్టెంబర్ 16 మీ వార్త టౌన్ రిపోర్టర్ :**
శ్రీ ప్రసన్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం తులాభారం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు మందపాటి కేశవరెడ్డి, ఆయన ధర్మపత్ని సామ్రాజ్యం దంపతులు తులాభారంలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. కేశవరెడ్డి వయస్సు 76 సంవత్సరాలు కాగా, ఆయన బరువు కూడా 76 కిలోలు ఉండటం ఈ కార్యక్రమంలో విశేషంగా నిలిచింది.
ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ.. హిందూ సనాతన ధర్మంలో తులాభారం అత్యంత విశిష్టమైన మొక్కుబడిగా భావిస్తారని తెలిపారు. తాము అనుకున్న పనులు నెరవేరినప్పుడు, కష్టాల నుంచి గట్టెక్కినప్పుడు భగవంతునికి కృతజ్ఞతగా భక్తులు తులాభారం సమర్పిస్తారని వివరించారు. 'తులా' అంటే త్రాసు, 'భారం' అంటే బరువు అని, ఒక వ్యక్తి శరీర బరువుకు సమానమైన బంగారం, వెండి, నాణేలు, బెల్లం, బియ్యం, అరటిపండ్లు, కొబ్బరికాయలు తదితర వస్తువులను త్రాసులో ఉంచి దేవునికి సమర్పించడమే తులాభారం అని తెలిపారు.
తులాభారం వెనుక ఆత్మసమర్పణ భావన దాగి ఉందన్నారు. మన శరీరం పంచభూతాలతో నిర్మితమైందని, తన శరీరం, బరువు, సంపద అన్నీ భగవంతునికే చెందుతాయని భావిస్తూ అహంకారాన్ని విడిచి భగవంతుని పాదాల చెంత సమర్పించడమే తులాభారం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. శ్రీకృష్ణ తులాభారం కథను ప్రస్తావిస్తూ.. సత్యభామ శ్రీకృష్ణుడి బరువుకు సమానంగా బంగారం, నవరత్నాలను త్రాసులో ఉంచినా త్రాసు సమతుల్యం కాలేదని, చివరకు రుక్మిణీదేవి భక్తితో సమర్పించిన ఒక్క తులసి దళంతో త్రాసు సమతుల్యమైందని తెలిపారు. భగవంతుడు సంపదకు కాకుండా భక్తికి ప్రాధాన్యత ఇస్తాడనే సందేశాన్ని ఈ కథ అందిస్తుందని వివరించారు.కేశవరెడ్డి దంపతులతో పాటు పలువురు భక్తులు కూడా తులాభారం సమర్పించి స్వామివారి ఆశీస్సులు పొందారు. శ్రీ ప్రసన్న గణపతి నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్న నేపథ్యంలో తులాభారం సమర్పించాలనుకునే భక్తులు ఈ నవరాత్రుల



సమయంలో తులాభారం కార్యక్రమంలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకోవచ్చని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్న గణపతి మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు చింతలపాటి వెంకటేశ్వరరావు, కొత్తూరు ప్రభాకర్ రావు, కూసంపూడి శ్రీనివాసరావు, పోటు రామారావు, చీకటి శ్రీనివాసరావు, కంచర్ల సత్యనారాయణతో పాటు మాలధారణ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర జలవలతో రైతుల్ని ఆదుకోవాలి మండలంలోని అన్ని కుంటలు నింపాలి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎన్ఎస్పి ఏఈ కి వినతి పత్రం

**నేరకొండపల్లి సెప్టెంబర్ 16 మీ వార్త ఆర్ సి**
నేలకొండపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో. ఎన్ఎస్పి ఏఈ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సాగర్ జలాలతో రైతులను ఆదుకోవాలి మండలంలోని అన్ని కుంటలు, చెరువులను తక్షణమే నీరు నింపాలి రైతులకు సాగునీరు అందించాలి బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ఎల్ నీనో సాకుతో సాగర్ జలాలను విడుదల చేయకుండా ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని విమర్శించారు తెలంగాణ రైతుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫసల్ బీమా అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండలంలో ఉన్న రైతాంగం సమస్యలపై భవిష్యత్తు ఆందోళనకు సిద్ధం కావాలని బిజెపి నాయకత్వాన్ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా.రామకృష్ణ బిజెపి నాయకులు పురాణం దివాకర్ పిట్టల సూరిబాబు ఎస్కే షరీఫుద్దీన్ కిసాన్ మోర్చా మండల కన్వీనర్ సూరేపల్లి జ్ఞానరత్నం, గెల్లా చక్రపాణి,తుపాకుల సంజన కొండ హర్షవర్ధన్ ధారావత



వీరు నాయక్ సోషల్ మీడియా ఇంచార్జ్ కే గోపి తదితరులు పాల్గొన్నారు

# పొంగులేటి పై బిఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు తగదు





**- మేకల మల్లిబాబు యాదవ్**

**కామేపల్లి, సెప్టెంబర్ 16 మీ వార్త ప్రతినిధి:**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక సంచలనాత్మక నిర్ణయాలతో పాలన చేస్తుంటే, ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని ఎక్కడ కోల్పోతామో అన్న భయం తో ప్రభుత్వ కీలక నేతలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, దానిలో భాగంగా రెవిన్యూ వ్యవస్థలో ప్రక్షాళన చేస్తూ ప్రజలకు అతి చేరువవుతున్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఈ వ్యాఖ్యలను పొంగులేటి ముఖ్య అనుచరులు, డిసిసిబి డైరెక్టర్,మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ తీవ్రంగా ఖండించారు.
కామేపల్లి మండలం పండితాపురం లో బుధవారం జరిగిన పార్టీ కార్యకర్తలు, పొంగులేటి అభిమానుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంట్ ద్వారా అధికారంలోకి వచ్చిన గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని ధ్వంసం చేయడం జరిగిందని,
58,59 జీవోలను కొత్తగా ప్రవేశపెట్టి ఎక్కడ ఖాళీ భూములు ఉంటే ఈ జీవో ను ఉపయోగించి టిఆర్ఎస్ నాయకులు భూ కబ్జాలు చేశారని, రూ.1,25,000 కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయంగామారిందని,టిఆర్ఎస్ పార్టీ వారికి ఏటీఎం గా మారిపోయిందని,
ధరణి పేరుతో గ్రామంలో రెవిన్యూ వ్యవస్థను నిర్వీర్యపరచడం జరిగిందని, ధరణి పేరుతో పట్టాలు ఇవ్వకుండా అతి కఠినమైన నిర్ణయాలతో, భూ రిజిస్ట్రేషన్లు జరగలేదని, ఎంతో లోప భూయిష్టంగా ఉన్న ధరణి స్థానంలో అతి సులభంగా సామాన్యులు రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి వీలుగా భూభారతి ని ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రజలందరికీ పారదర్శకమైన పరిపాలన అందడంతో జీర్ణించుకోలేక, కనీసం అసెంబ్లీకి వచ్చి రాష్ట్ర పరిస్థితులను సభా దృష్టికి తీసుకురాలేని ప్రతిపక్ష నాయకుడు ఉండడం దురదృష్టమని వ్యాఖ్యానించారు.ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనివ్వనని ఛాలెంజ్ చేసి, మాట ఇచ్చిన విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని, లేనియెడల వారికి తగురీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంటుందని, మీరు ఎంత జిమ్మిక్కులు చేసినా మళ్లీ వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రుక్కి తండా పంచాయతీ బాధ్యులు గుగులోతు రవి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు,వడ్డెర సంఘం మండల అధ్యక్షులు, దేరంగుల తిరపయ్య, బండి ఉపేందర్, తురక బిక్షం మొగిలి శ్రీను, చల్ల మల్లయ్య,పగిడిపల్లి రాములు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విలీన దినోత్సవం ను విజయవంతం చేయండి

**- కామేపల్లి పతాకావిష్కరణ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంతా పాల్గొనాలి**

**మండల పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు**

**కామేపల్లి, సెప్టెంబర్ 16 మీ వార్త ప్రతినిధి :** మండల కేంద్రమైన కామేపల్లి లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద గురువారం ఉదయం 9.30 గంటలకు తెలంగాణ విలీన దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా చేస్తున్న పతాకావిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపండి

**కార్పొరేట్ స్థాయికి ధీటుగా ప్రభుత్వ బడులు ఎంఈఓ జయరాజ్**

**దాతల సహకారంతో స్పోర్ట్స్ డ్రెస్సులు కుర్చీలు బల్లలు వితరణ**



**కారేపల్లి సెప్టెంబర్ 16 మీ వార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపియాలని మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ అన్నారు. సింగరేణి మండలం పోలంపల్లి గేటు తండా యుపిఎస్ స్కూల్ పిల్లలకు దాతల సహకారంతో స్పోర్ట్స్ డ్రెస్సులు కుర్చీలు టేబులు వితరణ తో పాటు ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్ షూస్ ను బుధవారం అందజేశారు. చందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు స్పోర్ట్స్ దుస్తులు మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ జరపల రాజకుమార్ సహకారంతో రెండు బల్లలు పది కుర్చీలు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సింగరేణి మండలంలో త్వరలో విద్యార్థులకు అల్పాహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు సమకూర్చున్నట్టు తెలిపారు. పోలంపల్లి గ్రామ సర్పంచ్ ధారావత్ హేమలత కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ దారావత్ బద్రు నాయక్ లు మాట్లాడుతూ గ్రామాల్లో తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంల పోలంపల్లి మాజీ సర్పంచ్ భద్రునాయక్, జరపల రాజ్ కుమార్, చంద్రు ఫౌండేషన్ అధ్యక్షులు వీరన్న నాయక్ ఉప సర్పంచ్ గుగులోతు సర్వన్ స్కూల్ హెడ్మాస్టర్లు రాములు వీరన్న దస్రు వీరు సార్ వార్డ్ నెంబర్లు రమేష్ లావణ్య సుజాత మాజీ సర్పంచ్ సక్కు గ్రామ పెద్దలు గుగులోతు జగ్గయ్య తేజ నాయక్ చందర్ రాందాస్ లక్ష్మణ్ వినాయక్ పందు హరి రమేష్ కౌసల్య తదితరులు పాల్గొన్నారు మాజీ సర్పంచ్ కుమారుడు వినాయక్-జాశ్రీత పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పళ్ళు స్వీట్స్ అందించారు

# శిధిలావస్థకు చేరుకున్న సీతారాంపురం పంచాయతీ కార్యాలయం

**నిధులు మంజూరి కోసం నిరీక్షణ**

**నూతన కార్యాలయం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయండి**

**గ్రామ సర్పంచ్ మూడు కిషోర్**

**కారేపల్లి సెప్టెంబర్ 16 మీ వార్త ప్రతినిధి :** సింగరేణి మండలం సీతారాంపురం గ్రామపంచాయతీ కార్యాలయం స్లాబ్ పై పెచ్చులు పడిపోతుండడంతోపాటు వర్షం వస్తే కురుస్తుండడంతో నేడు శిధిలావస్థకు చేరుకున్న మరమ్మత్తులకు నిధులు లేకపోవడంతో నూతన పాలకవర్గం అనేక ఇబ్బందులు పడుతున్న తీరుకు నిదర్శనం. ప్రభుత్వం నూతన పంచాయతీ కార్యాలయం భవన నిర్మాణానికి నిధులు



మంజూరి కోసం స్థానిక ప్రజలు నిరీక్షిస్తున్న తీరు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీ భవనం ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మాణం జరిగింది. అయితే స్లాబ్స్ ఇనుపరాడ్స్ తుప్పు పట్టి పడిపోయే పరిస్థితి నెలకొంది. కార్యాలయంలో వర్షం కురియనిచోట పంచాయతీ రికార్డులు సామాన్లు ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై గ్రామ సర్పంచ్ మూడు కిషోర్ మాట్లాడుతూ నూతన పంచాయతీ కార్యాలయం ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని స్థానిక



శాసనసభ్యులు మాలోతి రామదాసు నాయక్ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. నూతనంగా సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత బస్వాపురం లక్షా నలభై వేల రూపాయలతో పైపులైను విద్యుత్ మోటారు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. స్థానిక ప్రజలు త్రాగునీటి సమస్య తలెత్తకుండా చేపట్టామన్నారు . మిషన్ భగీరథ నీరు సరఫరా నిలిచిపోతే గ్రామస్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శాంతినగర్ వద్ద వాటర్ పైప్ లైన్ కు మరమ్మత్తులు చేయడంతో పాటు సుమారు 80 వేల రూపాయల వ్యయంతో మూడు విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేశామన్నారు.13 లక్షల రూపాయల వ్యయంతో సిసి నిర్మాణాలు పూర్తి చేసినట్టు తెలిపారు వరద నీరు రహదారులపై నిల్వ ఉండకుండా కచ్చా కాలువలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. పంచాయతీలో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు.

# విశ్వనాథపల్లిలో పశువైద్య శిబిరం

**కారేపల్లి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :**



పశువుల ఆరోగ్య పరిరక్షణ, సంతానోత్పత్తి మెరుగుదల లక్ష్యంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం విశ్వనాథపల్లిలో ప్రత్యేక పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రాజు రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సింగరేణి మండల పశు వైద్యాధికారి డాక్టర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ వ్యాధులను తొలిదశలో గుర్తించి చికిత్స అందించాలని సూచించారు. పశువులకు సమతుల్య పోషకాహారం, ఖనిజ లవణాలు అందించాలని తెలిపారు. ఎద లక్షణాలను సకాలంలో గుర్తించి సరైన సమయంలో కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా సంతానోత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చన్నారు ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్మల ధనమ్మ గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేష్, గోపాలమిత్రులు మంగయ్య, శ్రీకాంత్, సమ్మయ్య, రామారావు, రవి మరియు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటేనే ఉన్నత స్థానం

విద్యార్థులకు యూనిఫాం షూస్ అందజేత

గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్

**కారేపల్లి సెప్టెంబర్ 16 మీ వార్త ప్రతినిధి :** పాఠశాల తరగతి గదిలో విద్యార్థులు క్రమశిక్షణతోనే విద్యను కొనసాగిస్తే ఉన్నత స్థానం పొందవచ్చని అ ప్పాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ అన్నారు.సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎంపీపీ ఎస్ అప్పాయిగూడెం పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం షూస్ లను అ ప్పాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో నేర్చుకున్న విద్య ఉన్నత విద్యకు పునాది లాగా పని చేస్తుంది అన్నారు. తల్లిదండ్రుల ఆశయాల కనుగొణంగా నడుచుకోవాలని సూచించారు. మనం నేర్చుకున్న విద్య పైనే మన భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అన్నారు. విద్యార్థులకు విద్య యొక్క ఆవశ్యకత, ప్రాధాన్యతను తెలియజేస్తూ, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి ప్రధాన అధ్యాపకురాలు సత్యవతి ఉప సర్పంచ్ ఎట్టి సంధ్య రాణి , బిఎఫ్‌టి వసంత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గణపతి మండపం వద్ద మహా అన్నదానం





**కారేపల్లి,సెప్టెంబర్ 16మీ వార్త ప్రతినిధి:**సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డు(రామలింగాపురం)లో వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన గణపతి మండప ప్రాంగణంలో బుధవారం మేకల రాంబాబు-ఉమా దంపతుల వితరణగా మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ముందుగా మండపంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు.పరిసర గ్రామాల నుంచి వందలాది మందికి పైగా భక్తులు తరలివచ్చి పాల్గొని స్వామి వారిని దర్శించుకొని,అన్న,తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అన్నప్రసాద దాత కుటుంబ సభ్యులు మేకల మానస,మౌనిక, రిస్విత కృష్ణ,గ్రామ పెద్దలు,యవత, గణేష్ నవరాత్రి ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం రీజియన్ ఈపీ ఆపరేటర్ల పదోన్నతులు వెంటనే చేపట్టాలి.

- ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతికుమార్





**సత్తుపల్లి సెప్టెంబర్ 16 మీవార్త అర్ సి:**తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం రీజియన్ స్థాయిలో ఈపీ ఆపరేటర్లకు సంబంధించి ఏ గ్రేడ్ వేకెన్సీల పదోన్నతులు భర్తీ చేయాలని జీ. వెంకట కిరణ్ కుమార్ సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్ ( ఐ.ర్ అండ్ పి.ఎం ) ను కలిసి వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టియుసి ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్. కొత్తగూడెం రీజియన్ స్థాయిలో ఆపరేటర్లకు సంబంధించి సీ గ్రేడ్ బి గ్రేడ్ పదోన్నతులు కల్పించినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మణుగూరు , కొత్తగూడెం , ఇల్లెందు , సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ గనులలో విధులు నిర్వహిస్తున్న ఈపి ఆపరేటర్లు సెప్టెంబర్ 2025 నాటికి మూడు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న బి గ్రేడ్ ఆపరేటర్లకు ఏ గ్రేడ్ పదోన్నతులు కల్పించేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. జనరల్ మేనేజర్ పర్సనల్ జి వెంకట కిరణ్ కుమార్ స్పందిస్తూ వీలైనంత త్వరగా ఈపి ఆపరేటర్లకు రావలసిన గ్రేడ్ టెస్ట్ నిర్వహించి ప్రమోషన్ ఇచ్చుటకు కృషి చేస్తామని తెలిపారు అని తెలియజేశారు.

## రోకటి సుష్మకు అభినందనలు తెలియజేసిన శెట్టి రంగారావు.



**ఖమ్మం, సెప్టెంబర్ 16, మీ వార్త ప్రతినిధి :**జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన మున్నూరు కాపు బిడ్డ రోకటి సుష్మకు ఎంబిబిఎస్ లో ఫ్రీ సీటు రావడం పట్ల మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు దంపతులు అభినందనలు తెలిపారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగ్రామం పాపకొల్లు వెళ్ళి చదువుల తల్లి సుష్మను శాలువాతో సత్కరించి సన్మానం చేసి అభినందనలు తెలియచేసారు . వైద్య వృత్తి చాలా ఖరీదు ఐనది, అటువంటిది తనకు ఫ్రీ సీటు రావడం చాలా గ్రేట్ అని కొనియాడారు. చాలా కష్టపడి ఇద్దరు ఆడపిల్లలను చదివించిన తల్లి తండ్రులు రోకటి ప్రమీల రమేష్ లను కూడా ఈ సందర్భంగా అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగుమతి శాఖ కార్యదర్శి బైరిశెట్టి శ్రీనివాసరావు,శెట్టి సత్యవతి, జి శ్రీదేవి, గోపిశెట్టి శ్రీనివాసరావు, రోకటి శ్రీనివాస్ రావు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల వారోత్సవాల సభల ముగింపు

- సందర్భంగాసెప్టెంబర్ 17న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి
- సెప్టెంబర్ 17 విద్రోహ, విమోచన దినం కాదువిలీన దినం మాత్రమే

**కొత్తగూడెం సెప్టెంబర్ 16 మీ వార్త ఆర్ సి :**

- సలిగంటి శ్రీనివాస్
- గని గండ్ల వీరస్వామి
- కంచర్ల జములయ్య
- ఫయుం దాదా







తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల వారోత్సవ సభ రామవరంలో నిర్వహించడం జరిగింది.కామ్రేడ్ తూముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీను జిల్లా కార్యవర్గ సభ్యుడు.
వీరాస్వామి,కంచర్ల జామలయ్య మాట్లాడుతూ
వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో 4500 మందికి పైగా నేలకొరిగినారని.
భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సాగిన ఆనాటి పోరాటంలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముగ్ధం మోహినుద్దీన్, షేక్ బందగి, చాకలి ఐలమ్మ, ఆరుట్ల కమలాదేవి, దొడ్డి కొమరయ్య లాంటి ఎందరో వీరులు ప్రాణ త్యాగాలు చేసి 3500 గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ కి ఉందని.
1947లో భారతదేశం నుండి బ్రిటిష్ వారు వెళ్ళిపోతూ స్వాతంత్రం ప్రకటించినప్పటికీ తెలంగాణలో మాత్రం నైజాం నిరంకుశ నవాబుల పరిపాలన కొనసాగిందని.
1947 సెప్టెంబర్ 11న కామ్రేడ్ రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మోహియుయుద్దీన్ లాంటి నాయకులు తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునివ్వగా ఆ పిలుపునందుకొని లక్షలాదిమంది ప్రజలు ఆయుధాలు పట్టుకొని దొరలు, జమీందారులు, భూస్వాములను వెంటబడి తరిమినారని 1947 సెప్టెంబర్ 11 నుండి 1948 సెప్టెంబర్ నెల వరకు సాగిన ఈ సాయుధ పోరాటం చూసి హడలెత్తిన నిజాం నవాబులు, నెహ్రూ, పటేల్ ప్రభుత్వాలు వెంటనే కుట్ర పన్ని విసునూరు దొర రామచంద్రారెడ్డి, నిజాం నవాబుల తో చర్చలు జరిపి వారిని వెళ్లిపోమని. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణను భారతదేశంలో విలీనం చేసినారని అంతటి ఘన చరిత్ర కలిగిన తెలంగాణ పోరాటాన్ని, సెప్టెంబర్ 17 దినాన్ని వక్రీకరించి ప్రజలకు తప్పుడు సంకేతం అందించే ప్రయత్నాలు చేస్తున్నారని.
బిజెపి దాని అనుబంధ ఆర్ఎస్ఎస్ తదితర సంఘాలు తెలంగాణ సాయుధ పోరాటంలో గాని, భారత స్వాతంత్రోద్యమ పోరాటంలో గాని ఇసుమంతైనా పాల్గొనలేదని అలాంటివారు నేడు దేశభక్తులమని గొప్పలు చెప్పుకుంటూ పచ్చి అబద్దాలను సైతం నిజాలుగా నమ్మించేందుకు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.
ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ నేడు భారతదేశంలో. దేశ ప్రజలందరికీ సరైన వసతులు కల్పించకుండా నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి నిలువునా మోసం చేస్తూ నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి., రైతులకు యూరియా తదితర ఎరువులు ఆన్లైన్ పేరుతో సరిగా అందకుండా వ్యవసాయాన్ని సక్రమంగా చేసుకోనీయకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని.
రైతు పండించినప్పుడు గిట్టుబాటు ధర లేకుండా చేసి, రైతు చేతి నుండి పంట అంతా వెళ్ళిపోయాక పెట్టుబడుదారులకు కోట్ల లాభాలు వచ్చే విధంగా పంటల ధరలను పెంచుతున్నారని.
ప్రభుత్వ కంపెనీలను కోట్లాది రూపాయల లాభాల్లో ఉన్నటువంటి ఎల్ ఐ సి, బిఎస్ఎన్ఎల్ ,విశాఖ ఉక్కు లాంటి మంచి మంచి పరిశ్రమలను, సంస్థలను కూడా ప్రైవేటుపరం చేసి దేశాన్ని అధోగతి పాలు చేస్తున్నారని కోట్లాదిమంది కార్మికులకు ఉపాధి లేకుండా చేశారని.
విద్య ప్రమాణాలు పూర్తిగా తగ్గించి మూఢనమ్మకాలను పెంచి పోషించే విధంగా వ్యవహరిస్తున్నారని.
అంబేద్కర్ రాసిన గొప్ప రాజ్యాంగాన్ని మార్చివేసి ప్రజలకు ఉపయోగపడే చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని కగారు పేరుతో పేద ప్రజల రాజ్యం కోసం పోరాడుతున్న విప్లవకారులను దుర్మార్గంగా హింసించి, చంపి. కనీసం శవాలను కూడా కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా కాల్చి బూడిద చేసిన దుర్మార్గపు చరిత్ర బిజెపిదని ఆవేదన వ్యక్తం చేశారు.
ఇవన్నీ తెలుసుకోకుండా ఉండాలంటే ప్రజల్లో కులం, మతం, ప్రాంతం, బేధం అనే విభేదాలను సృష్టించి. వాళ్లకు వాళ్లే కొట్టుకు సచ్చే విధంగా పాలకులు కుట్రలు పన్నుతున్నారని. అందుకే దేశ ప్రజలంతా ముఖ్యంగా విద్యార్థి, యువజన, మేధావులంతా ఈ దోపిడీ పాలక వర్గాల విధానాలను అర్థం చేసుకొని సమసమాజ స్థాపన కోసం పోరాడాలని అప్పుడే పేదోళ్ల రాజ్యం కోసం పోరాడి అమరులైన ఆ వీరుల త్యాగాలకు మనం ఘనమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని ప్రజలకు పిలుపునిచ్చారు.
ఈ సభలో సిపిఐ నాయకులు రామవరం బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపి కృష్ణ, నేరాళ్ల రమేష్,భూక్యా శ్రీను, ఎఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖయ్యుమ్, మండల రాజు, పెయ్యాలరంగారావు, మాటేటి గోపాల్, కాంపెల్లి దుర్గయ్య, సవటి స్వామి, గురుమూర్తి, సుధాకర్ రాజు , గుత్తుల శ్రీను, హనీఫ్, సతీష్ మహమ్మద్అంకుష్, రామారావు, జలీల్,నరేందర్, వాడే రాములు మట్టి కొండయ్య గుగులోత్ నగేష్, సింగిరాల రమేష్, జావీద్, అలీం, తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ-సర్వేకు క్షేత్రస్థాయి భూమే ప్రమాణికం.

- అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రీ-సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి
- రీ-సర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలి
- ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబరు 16, మీ వార్త ప్రతినిధి :**భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ఖచ్చితమైన భూ రికార్డులను రూపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వేకు క్షేత్రస్థాయిలో ఉన్న భూమే ప్రామాణికమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర



టిఎస్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. రైతులు, భూ యజమానుల సమక్షంలో రోవర్, ట్యాబ్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాలతో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. సర్వే విధానం, ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి భూ రీ-సర్వే ఉద్దేశ్యం, చేపడుతున్న ప్రక్రియపై అవగాహన కల్పించారు. రైతుల సందేహాలు, అనుమానాలను అడిగి తెలుసుకుని, వాటిని నివృత్తి చేశారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి అపోహలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే ప్రతి అంశాన్ని పరిశీలించి నమోదు చేయాలని అధికారులకు సూచించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ భూమి ఉండి పట్టాదారు పాస్‌బుక్‌లు లేని వారు, పట్టాదారు పాస్‌బుక్‌లు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయి వివరాలకు రికార్డుల్లోని వివరాలకు పొంతన లేని వారు, అలాగే రికార్డుల్లో భూమి వివరాలు నమోదు కాని సందర్భాలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు.
భూ రీ-సర్వేలో ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎవరు భూమిని సాగు చేస్తున్నారు, వారి పేరుపై ఎంత విస్తీర్ణం నమోదై ఉంది, పట్టాదారు పాస్‌బుక్ ఉందా లేదా, రికార్డుల్లో నమోదైన వివరాలు క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోతున్నాయా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించాలని అన్నారు.
పట్టాదారు పాస్‌బుక్‌లో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణం మధ్య తేడా ఉందా లేదా అనే విషయాన్ని చుట్టుపక్కల రైతుల సమక్షంలో కొలతలు నిర్వహించి నిర్ధారించాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో పంచనామా నిర్వహించి వివరాలను నమోదు చేయాలని, విస్తీర్ణంలో ఎక్కువ లేదా తక్కువ ఉన్నట్లయితే అందుకు గల కారణాలను పూర్తిగా పరిశీలించి, సంబంధిత భూ యజమానికి వివరాలను తెలియజేసి, నిబంధనల ప్రకారం వారి సమ్మతిని నమోదు చేయాలని అన్నారు.
ప్రతి భూ రీ-సర్వే సమయంలో సంబంధిత రైతుల వద్ద ఉన్న పట్టాదారు పాస్‌బుక్‌లు, పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, సాగుకు సంబంధించిన ఇతర ఆధారాలను పరిశీలించి అవసరమైన వివరాలను సేకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సర్వే నోటీసు అందించినట్లు రసీదు తీసుకోవడం, ఫోటోలతో కూడిన పంచనామా రూపొందించడం, ఆధార్, మొబైల్ నంబర్ వంటి వివరాలను నమోదు చేయడం వంటి ప్రక్రియలను తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.భూముల వాస్తవ విస్తీర్ణం, హద్దులు, సర్వే నంబర్లు, పట్టాదారు వివరాలను పాత రికార్డులతో సరిపోల్చి ఖచ్చితంగా నమోదు చేయాలని అన్నారు. ఏ ఒక్క అర్హుడి భూమి వివరాలు కూడా రీ-సర్వేలో తప్పిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.
రికార్డుల్లో ఉన్న వివరాలకు, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు మధ్య ఉన్న విస్తీర్ణ తేడాలను సాంకేతికంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. మ్యాప్‌లు, సర్వే నంబర్లు, క్షేత్రస్థాయి కొలతలను సమన్వయం చేసి భవిష్యత్‌లో భూ వివాదాలకు అవకాశం లేకుండా పక్కా రికార్డులను రూపొందించాలని అన్నారు.
ఆధునిక రోవర్, ట్యాబ్ తదితర సర్వే పరికరాలను సమర్థవంతంగా వినియోగించి ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా పరిశీలించాలని తెలిపారు. అర్హులైన భూ యజమానులు, సాగుదారులకు భూ హక్కులపై స్పష్టత కల్పించే విధంగా రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేసి, అర్హులకు పట్టాదారు పాస్‌బుక్‌లు అందేలా రికార్డులను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు.రీ-సర్వే సమయంలో రైతులు తమ భూముల వద్ద అందుబాటులో ఉండి సంబంధిత పత్రాలను అధికారులకు అందజేస్తూ పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, రైతులు, భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ఘనంగానిర్వహించిన ప్రపంచ బార్బర్స్ డే దినోత్సవం

**కొత్తగూడెం సెప్టెంబర్ 16 ఆర్ సి :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు తూముల సదానందం పట్టణ అధ్యక్షుడు కురుమిళ్ళ వెంకటయ్య లక్ష్మీదేవి పల్లి మండలం అధ్యక్షుడు ముత్యాల వేణు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ గావించినారు

ముందుగా జిల్లా సీనియర్ నాయకులు కురుమిల్ల దుర్గాయ్య గారు నాయి బ్రాహ్మణ కుల దైవం ధన్వంతరి స్వామివారికి పూలమాల అలంకరించి కొబ్బరికాయ కొట్టినారు అలాగే సీనియర్ నాయకులు మాదాసు మల్లయ్య గారు వడ్లూరి కనకయ్య మాదాసు సత్యనారాయణ నాగవెల్లి మొగిలి గారు మంతెన శాంతారావు గారు కొబ్బరికాయలు కొట్టినారు

రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు

ఈ యొక్క కార్యక్రమానికి రజక సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు హాజరైనారు

రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక సరళీకృత విధానాల వల్ల నాయి బ్రాహ్మణ కులవృత్తి ఇతర కులాలు ఇతర మతస్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్నది మొట్టమొదట మానవజాతికి క్షవరం చేసిన మన జాతి అంతరించిపోయే దశలో ఉంది మానవుడికి పురుగు పోసి పుట్టు వెంట్రుకలు తీసి పెళ్లి కార్యక్రమంలో గోర్లు తీసి ఆఖరికి చనిపోయే దశలో కర్మ క్షవరం చేసి మైల తీసే నాయి బ్రాహ్మణుడు ఈ కార్పొరేట్ వ్యవస్థ వల్ల ఇబ్బందులు పడుతున్నాడు

మన వృత్తిపై మనకు పేటెంట్ హక్కు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు

జిల్లా అధ్యక్షుడు తూముల సదానంద మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు సెలూన్ షాపులకు





ఇచ్చే250యూనిట్ల ఉచిత కరెంటు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ది ఒక్కొక్క షాపుకు 30 వేల నుంచి లక్ష రూపాయల వరకు పెండింగ్ బిల్లులు ఉన్నాయి వీటన్నిటిని ప్రభుత్వం తక్షణమే చెల్లించి నాయి బ్రాహ్మణులు కాపాడవలసిందిగా డిమాండ్ చేసినారు

అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను హెల్త్ ఇన్సూరెన్సును ప్రమాద బీమా పథకాలను ప్రతి ఒక్క నాయి బ్రాహ్మణ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

పట్టణ అధ్యక్షులు కురిమిళ్ళ వెంకటయ్య గారు మాట్లాడుతూ నేడు కార్పొరేట్ సెలవుల వల్ల నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు ఇబ్బంది కలుగుతుంది వారందరినీ మనం ఐక్యతతో ఎదుర్కొనాలని అలాగే మనం కూడా ఆ స్థాయిలో సెలూన్లు ఏర్పాటు చేసుకునే దిశగా ప్రయత్నం చేయాలని తెలియజేసినారు

ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ కురిమిళ్ళ రఘునాథ్ చేతుల మీదుగా నాయి బ్రాహ్మణ రిటైర్డ్ ఎమ్మార్వో శ్రీ బాలరాజు ముద్రించిన మన జాతి గర్వించదగిన భారతరత్న కర్పూరి ఠాగూర్ క్యాలెండర్ ఆవిష్కరణ చేసినారు

ఈ యొక్క కార్యక్రమంలో అవుదుర్తి రాజేష్, నాగవల్లి రాజు నాగవెల్లి రామకృష్ణ నాగవెల్లి సురేష్ ముత్యాల రమేష్, అవుదుర్తి శ్యామ్,అవదుర్తి రమేష్, సారాంపల్లి విజయ్,దేశిక్ కురుమిళ్ళ రాజ్ కుమార్ కురిమిళ్ళ మనీశ్వర్ కురుమిళ్ళ కళ్యాణ్ కురుమిళ్ళ రాజ్ కుమార్ కురిమిల్ల రవికుమార్ వడ్లూరి కిరణ్ కుమార్ నాగవెల్లి మధుసూదన్ కంది విజయ్ సమ్మట పరుశు రాములు అవుదుర్తి కోటేశ్వరరావు వడ్లూరు శ్రీనివాస్ సంతోష్ మాదాసు నరసయ్య పందిర్ల నరసయ్య ముత్యాల శశిధర్ ముత్యాల లక్ష్మణ్ మాదాసు శశిధర్ వెల్లంకి బాలకృష్ణ కొలిపాక రవీందర్

దూర్వాకుల శ్రీనివాస్ దుబ్బాక శ్రీనివాస్ నాగవెల్లి రాజ్ కుమార్ సుమంత్ ఉద్ద మారి వేణు ఎం రాజేష్ జంపాల రాంబాబు జంపాల నరేష్ మొదలగు వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక.

- మండలానికి ఒక సాండ్ బజార్ ఏర్పాటుచేయాలి
- రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పై మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్.





**ఖమ్మం, సెప్టెంబర్ -16,మీ వార్త ప్రతినిధి** :ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమీషనర్లు, తహసీల్దార్ లు, హౌజింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపిక పై అధికారులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్ అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూర్చాలన్నారు. లబ్ధిదారుల క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి అని అన్నారు. ఇందిరమ్మ కమిటీల నుంచి వచ్చిన లబ్ధిదారుల పేర్లను అధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి, అర్హతలను ధృవీకరించిన తర్వాతే ఆన్‌లైన్ మోడ్‌లో అప్రూవల్స్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అర్హత కలిగి, స్వంత స్థలం ఉన్నవారికి నేరుగా గెజిటెడ్ అధికారులు పరిశీలించి, ఎంపీడీఓ ద్వారా కలెక్టర్ లాగిన్‌కు పంపిన వెంటనే మంజూరు ఇవ్వబడుతుందన్నారు. అర్హత ఉండి, ఇల్లు నిర్మించుకోవడానికి స్థలం లేనివారు, గతంలో ఇల్లు మంజూరైనవారు, ఫోర్ వీలర్ ఉన్నవారు, ఆదాయ పన్ను చెల్లింపుదారులు లేదా సాంకేతిక లోపాల వల్ల ఇనెలిజిబుల్ జాబితాలోకి వెళ్లినవారు తదితర విచారణల్లో పొరపాట్లు జరగొద్దన్నారు. గతంలో తప్పుడు సమాచారం లేదా సర్వే లోపాల వల్ల అర్హులైన పేదలు ఎల్ 3 జాబితాలోకి వెళ్లడం జరిగిందని, ఈసారి అటువంటి తప్పిదాలు పునరావృతమైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు.నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి 100 శాతం ఆన్‌లైన్ వెరిఫికేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా అధికారులు పూర్తి పట్టుతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు.ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఇళ్ల నిర్మాణాలకు కావలసిన ఇసుక అవసరాలను అంచనా వేసి డేటా సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. పంచాయతీకి సమీపంలో ఉన్న ఉచిత ఇసుక లభ్యత స్థలాలను రెవెన్యూ, నీటిపారుదల, ఫారెస్ట్ శాఖల పరిధిలోనివి గుర్తించి వివరాలు అందించాలన్నారు. ఇసుక కొరత ఉన్న మండలాల్లో గోదావరి లేదా ఇతర ప్రధాన వనరుల నుండి ఇసుకను తెచ్చి నిల్వ చేయడానికి ప్రతి మండలానికి ఒక ఇసుక బజార్ స్థలాన్ని గుర్తించాలన్నారు. జిల్లాలో ఎక్కడ ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని, ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పై. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, శిక్షణ సహాయ కలెక్టర్ పారస్ కుమార్, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, హౌజింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు క్షవరవృత్తిపై పేటెంట్ హక్కు కల్పించాలి

- ప్రపంచ బార్బర్స్ డే సందర్భంగా పాల్వంచలో ఘనంగా ఉత్సవాలు
- కొమరవెల్లి రవీందర్ రాష్ట్ర నాయకులు




**కొత్తగూడెం సెప్టెంబర్ 16 మీ వా ర్త ఆర్ సి :** బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు స్థానిక కేటీపీఎస్ బీసీ అసోసియేషన్ హాల్ నందు పాల్వంచ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రెసిడెంట్ ముప్పర్ల పుల్లారావు ఆధ్వర్యంలో వరల్డ్ బార్బర్స్ డే ఘనంగా జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు కొమరవెల్లి రవీందర్ విచ్చేసినారు ఈ కార్యక్రమంలో ముందుగా నాయి బ్రాహ్మణుల మూల పురుషుడు శ్రీ ధన్వంతరి వైద్య నాయి ఫోటోకు పూలమాలలు వేసి నాయకులు అందరూ కొబ్బరికాయలు కొట్టి ఘనంగా పూజలు చేసి



నాయి బ్రాహ్మణ జెండాను జిల్లా గౌరవ అధ్యక్షులు కొమరవెల్లి రవీందర్ ఎగురవేశారు ఈ కార్యక్రమంలో సుమారు వందమంది నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు నాయి బ్రాహ్మణ సభ్యులను ఉద్దేశించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రవీందర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఇటువంటి నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం రుణాలు మరియు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న నాయి బ్రాహ్మణుల పొట్టలు కొట్టడానికి కార్పొరేషన్ సెలూన్లు బ్యూటీ పార్లర్ షాపులు వస్తున్నాయని వీటిని అరికట్టడానికి ఎల్లప్పుడూ ప్రజలకు పుట్టుక నుండి చావు వరకు సేవ చేసే నాయి బ్రాహ్మణులకు చౌరవృత్తిపై పేటెంట్ హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు పట్టణ అధ్యక్షులు పుల్లారావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని కోరారు ఐక్యమత్యంతో ఉండి అభివృద్ధి చెందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు దేవరకొండ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు జంపాల వెంకన్న మరియు కోశాధికారి సోములపల్లి బాలకృష్ణ శ్రీరాముల ఉదయ్ శ్రీరాముల ఉపేందర్ చంద్రర్లపాటి సైదులు మురళి నేలపట్ల శ్రీను కంది శ్రీను అవదుర్తి ప్రసాద్ సిహెచ్ వెంకటేశ్వర్లు సిహెచ్ చైతన్య సింగారపు శ్రీను రాజు డి రామకృష్ణ ఉపేందర్ వీరభద్రం మణికంఠ సిహెచ్ మోహన్ ఉప్పెర్ల రాంప్రసాద్ సురేష్ విజయ్ పందు నరసింహారావు సాయి మహేష్ కృష్ణ గోపి విజయ్ రాజు అశోక్ నాగేందర్ కిరణ్ లక్ష్మణ్ జంపాల జంపన్న సాయి వంశీ ఎస్ శ్రీను సిహెచ్ రామారావు డి రామారావు వెంకన్న సైదులు పి వినయ్ సాయి బొమ్మ కంటి వెంకన్న శ్రీపతి కృష్ణ శ్రీను శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

కొమరవెల్లి రవీందర్ తెలంగాణ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు

## సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించే వరకు అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలి :సిఐటియు

- గుర్తింపు కార్మిక సంఘం చందా రికవరీలు నిలుదల చేయాలి.



**కొత్తగూడెం సెప్టెంబర్ 16 మీ వార్త ఆర్ సి :** సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాల గుర్తింపు రెండు సంవత్సరాల కాల పరిమితి అయిపోయినందున సింగరేణిలోని రిజిస్టర్ కార్మిక సంఘాలన్నిటిని కార్మికుల సమస్యలపై మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని జీఎం పర్సనల్ అండ్ పిఎం కిరణ్ కుమార్ కి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు విజయగిరి శ్రీనివాస్, వై వెంకటేశ్వరరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ క్రింద స్థాయి సేఫ్టీ కమిటీ మైన్స్ కమిటీ తదితర వాటిలో అని సంఘాల వారిని ఆహ్వానించేందుకు

సంబంధిత గని /డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వినతి పత్రం పేర్కొన్నారు.

సింగరేణిలో 2023 డిసెంబర్ 27న రెండు సంవత్సరాల కాల పరిమితితో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగాయని, గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు 9 నెలల ఆలస్యంగా అధికారిక ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఇప్పుడు ఆ కాలం కూడా పూర్తయినందున వెంటనే ఎలక్షన్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. అప్పటి వరకు అన్ని కార్మిక సంఘాల ను సమాన హోదా కల్పించాలని అన్నారు.

## ఈనెల 17 లోగా బోనస్ కోసం రైతులు ఆన్లైన్ చేసుకోవాలి

- ఆన్లైన్ చేసుకున్న రైతులకు మాత్రమే బోనస్ వర్తిస్తుంది
- ఏవో బి.తారా దేవి



**కామేపల్లి, సెప్టెంబర్ 16 మీ వార్త ప్రతినిధి :** కామేపల్లి మండలం లో వరి పంట వేసిన రైతులు బోనస్ కోసం ఈనెల 17 లోగా ఆన్లైన్ చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్య తారా దేవి బుధవారం కోరారు. ప్రభుత్వ సూచనల మేరకు బీపీటీ 5204, ఆర్ ఎన్ఆర్ 15048, హెచ్ఎంటి సోనా, డబ్ల్యూ జి యల్ 44 ( సిద్ధి ), కేఎన్ఎం 1638, కేఎన్ఎం 7715,జై శ్రీరామ్ విత్తనాలను సాగు చేసిన రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన షాపు వద్దకు వెళ్లి రసీదు చూపి వారితో ఆన్లైన్ చేయిం చాలని కోరారు.ఆన్లైన్ చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ఇచ్చే బోనస్ వర్తిస్తుందని తెలిపారు.సొంత వడ్లను వేసుకున్న వారు ఇతర రైతుల వద్ద,బయట జిల్లాలో, కేవీకేల వద్ద కొనుగోలు చేసిన వారు విత్తన షాప్ ల వద్ద కా కుండా,ఎక్కడ కొనుకున్న రైతులు బిల్ లేకుండా ఇంకా ఎక్కడ అయినా పైన తెలిపిన 7 రకాలు వేసిన వారు మాత్రమే సెల్ఫ్ డిక్లరేషన్ 100 రూ పాయలు బాండ్ పేపర్ మీద రాసి,పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్ జత పరిచి ఏఈవో లకు ఇస్తే ఆన్లైన్ చేస్తారని తెలిపారు.రైతులకు బిల్ ఉంటే 100 బాండ్ పేపర్ అవసరం లేదని కొనుగోలు చేసిన షాపు డీలరే ఆన్లైన్ చేస్తారని తెలిపారు.బిల్ లేని వారికి మాత్రమే ఏఈవో లు ఆన్లైన్ చేస్తారని ఏవో తారా దేవి తెలిపారు.

## సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించే వరకు అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలి :సిఐటియు

- గుర్తింపు కార్మిక సంఘం చందా రికవరీలు నిలుదల చేయాలి.



కొత్తగూడెం సెప్టెంబర్ 16 మీ వార్త ఆర్ సి : సింగరేణిలో గెలిచిన కార్మిక సంఘాల గుర్తింపు రెండు సంవత్సరాల కాల పరిమితి అయిపోయినందున సింగరేణిలోని రిజిస్టర్ కార్మిక సంఘాలన్నిటిని కార్మికుల సమస్యలపై మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని జీఎం పర్సనల్ అండ్ పిఎం కిరణ్ కుమార్ కి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు విజయగిరి శ్రీనివాస్, వై వెంకటేశ్వరరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ క్రింద స్థాయి సేఫ్టీ కమిటీ మైన్స్ కమిటీ తదితర వాటిలో అని సంఘాల వారిని ఆహ్వానించేందుకు సంబంధిత గని /డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వినతి పత్రం పేర్కొన్నారు. సింగరేణిలో 2023 డిసెంబర్ 27న రెండు సంవత్సరాల కాల పరిమితితో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగాయని, గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు 9 నెలల ఆలస్యంగా అధికారిక ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఇప్పుడు ఆ కాలం కూడా పూర్తయినందున వెంటనే ఎలక్షన్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. అప్పటి వరకు అన్ని కార్మిక సంఘాల ను సమాన హోదా కల్పించాలని అన్నారు.

## మృతి చెందిన రైతు కుటుంబాలకు ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కులు అందజేసిన సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం



**కామేపల్లి, సెప్టెంబర్ 16 మీ వార్త ప్రతినిధి :**

కామేపల్లి డీసీసీ బ్యాంకులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మృతి చెందిన రైతు కుటుంబాలకు ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కులను సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం అం దజేశారు.సొసైటీ సభ్యులైన రైతులు కీసర రమణా రెడ్డి,ముక్తి సాంబశివరావు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు కీసర స్వప్న,తాటి జ్యోతి లకు ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ కింద ఒకొక్కరికి లక్ష రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ,బ్రాంచ్ మేనేజర్ రామస్వామి,సిబ్బంది పాల్గొన్నారు.

## పొంగులేటి పై బి ఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు తగదు

**మేకల మల్లిబాబు యాదవ్**



**ఇల్లందు :** ఇల్లందు నియోజకవర్గం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక సంచలనాత్మక నిర్ణయాలతో పాలన చేస్తుంటే, ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని ఎక్కడ కోల్పోతామో అన్న భయం తో ప్రభుత్వ కీలక నేతలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, దానిలో భాగంగా రెవిన్యూ వ్యవస్థలో ప్రక్షాళన చేస్తూ ప్రజలకు అతి చేరువవుతున్న ప్రియతమ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఈ వ్యాఖ్యలను పొంగులేటి ముఖ్య అనుచరులు, డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ తీవ్రంగా ఖండించారు బుధవారం నాడు జరిగిన పార్టీ కార్యకర్తలు, పొంగులేటి అభిమానుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంట్ ద్వారా అధికారంలోకి వచ్చిన గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని ధ్వంసం చేయడం జరిగిందని, 58,59 జీవోలను కొత్తగా ప్రవేశపెట్టి ఎక్కడ ఖాళీ భూములు ఉంటే ఈ జీవో ను ఉపయోగించి టిఆర్ఎస్ నాయకులు భూ కబ్జాలు చేశారని, 1,25,000 కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయంగా మారిందని టిఆర్ఎస్ పార్టీ వారికి ఏటీఎం గా మారిపోయిందని ధరణి పేరుతో గ్రామంలో రెవిన్యూ వ్యవస్థను నిర్వీర్యపరచడం జరిగిందని, ధరణి పేరుతో పట్టాలు ఇవ్వకుండా అతి కఠినమైన నిర్ణయాలతో, భూ రిజిస్ట్రేషన్లు జరగలేదని, ఎంతో లోప భూయిష్టంగా ఉన్న ధరణి స్థానంలో అతి సులభంగా సామాన్యులు రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి వీలుగా భూభారతి ని ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రజలందరికీ పారదర్శకమైన పరిపాలన అందడంతో జీర్ణించుకోలేక, కనీసం అసెంబ్లీకి వచ్చి రాష్ట్ర పరిస్థితులను సభా దృష్టికి తీసుకురాలేని ప్రతిపక్ష నాయకుడు ఉండడం దురదృష్టమని వ్యాఖ్యానించారు ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనివ్వనని ఛాలెంజ్ చేసి, మాట ఇచ్చిన విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని, లేనియెడల వారికి తగురీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంటుందని, మీరు ఎంత జిమ్మిక్కులు చేసినా మళ్లీ వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బండిపాడు గ్రామపంచాయతీ బాధ్యులు గుగులోతు రవి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు,వడ్డెర సంఘం మండల అధ్యక్షులు, దేరంగుల తిరపయ్య, బండి ఉపేందర్, తురక బిక్షం మొగిలి శ్రీను, చల్ల మల్లయ్య పగిడిపల్లి రాములు, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం లో ఎమ్మెల్యే

**స్థానిక ప్రజా ప్రతినిధులకు సముచిత గౌరవం: ఎమ్మెల్యే నల్లమిల్లి**






కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ప్రజా ప్రతినిధుల గౌరవానికి, ప్రోటోకాల్ కు భంగం కలగకుండా తగిన విధంగా గౌరవం ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం బిక్కవోలు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తేతలి సుమ అద్యక్షతన జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రసంగించారు.బుధవారం మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదేళ్లలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం నుండి రూ. ఐదు కోట్ల అభివృద్ధి పనులు జరగగా రెండు సంవత్సరాల మూడు నెలల్లో రూ.17 కోట్ల పైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇది గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి వ్యత్యాసమని అన్నారు.ఇంకా పలు విషయాలు ఎమ్మెల్యే ప్రస్తావించారు.అనంతరం ఈ నెల 24 తో పదవీ కాలం పూర్తి చేసుకోనున్న బిక్కవోలు ఎంపీపీ తేతలి సుమ, మండల ఎంపీటీసీలను ఎమ్మెల్యే నల్లమిల్లి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జుత్తుక సూర్యకుమారి, కాకినాడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ రావాడ నాగు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ మండల సర్పంచులతో ఆత్రం సుగుణక్క సమావేశం

**గ్రామాల అభివృద్ధి, సర్పంచుల సమస్యలపై చర్చ**



**ఆదిలాబాద్ :-** ఆసిఫాబాద్ జిల్లా మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులతో డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇంచార్జి శ్యాంనాయక్ బుధవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతుల కల్పన, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు తదితర అభివృద్ధి అంశాలపై సర్పంచులతో చర్చించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు, సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.అలాగే పంచాయతీ రాజీవ్ గాంధీ సంఘటన్ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని సర్పంచులకు రోజ్ గార్డెన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆత్రం సుగుణక్క తెలిపారు. సర్పంచుల హక్కులు, వారు నిర్వహించాల్సిన విధులు, గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు, పంచాయతీ పాలనకు సంబంధించిన ఇతర అంశాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ రాష్ట్ర అబ్జర్వర్ సుభాష్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు సర్పంచులు సమన్వయంతో పనిచేయాలని ఆత్రం సుగుణక్క సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు రాపర్తి మురళి, డీసీసీ ఉపాధ్యక్షులు తారిక్, డీసీసీ కార్యదర్శి పెందోర్ సుధాకర్, సర్పంచ్‌ల సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు అంకుసాపూర్ సర్పంచ్ తేకం గంగారాం, సర్పంచ్‌ల సంఘం కార్యదర్శి రాజన్న, రౌట సంకేపల్లి సర్పంచ్ ఆత్రం కొండూ, తుంపల్లి సర్పంచ్ ఈశ్వరి, వెంకటాపూర్ సర్పంచ్ నీలాబాయి, మోవాడ్ సర్పంచ్ సుగుణ, చిల్లటి గూడ వినోద్, బాబాపూర్ సర్పంచ్ సత్రవేణి రాజన్న, చోర్పల్లి సర్పంచ్ సుకరి పెంటు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని విమర్శించటం బిఆర్ఎస్ కు తగదు

- నిరాధార ఆరోపణలు విడనాడాలి
- ప్రజా పాలన అభివృద్ధి సంక్షేమాన్ని జీర్ణించుకోలేకనే ప్రతిపక్ష పార్టీ ఆరోపణలు
- కామేపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి



**కామేపల్లి, సెప్టెంబర్ 16 మీ వార్త ప్రతినిధి :** ప్రజా నాయకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నవి కేవలం నిరాధార ఆరోపణలని కామేపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి బుధవారం అన్నారు.

ప్రజల కోసం అనునిత్యం పనిచేస్తూ కేవలం1 రూపాయి జీతం తీసుకుంటున్న గొప్ప నాయకులు పొంగులేటి పై నిరాధార ఆరోపణలు చేయ డం బిఆర్ఎస్ పార్టీకే చెల్లిందని అన్నారు.

కోట్ల రూపాయల జీతం తీసుకుంటూ ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ఫాంహౌస్ లో జీవితం గడపుతున్న కేసిఆర్ కు పొంగులేటి గారికి పోలిక ఎక్కడ వుంది అన్నారు.కెసిఆర్ హయంలో తీసుకువచ్చిన ధరణి అంతా లోపభూయిష్టం, ధరణి తీసుకువచ్చి ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా చేసారని పేర్కొన్నారు.

ధరణి స్థానంలో భూ భారతి తీసుకువచ్చి ప్రజల ఆస్తుల రక్షణే ప్రధాన భాధ్యత పనిచేస్తున్న పొంగులేటి పై బిఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు.

22ఏ ఈ రోజు కొత్తగా ప్రజా ప్రభుత్వంలో తిసుకువచ్చినది కాదని బిఆర్ఎస్ నేతలు గుర్తుంచుకోవాలని ఇది వారి హయం నుండే కొనసాగుతావున్నది,దానిని సవరణ చేసేందుకు పొంగులేటి నిర్విరమంగా, నిరంతరయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజల చేత ఏన్నుకోబడి ప్రజల దేవాలయం అసెంబ్లిలో ప్రజా సమస్యలపై చర్చించకుండా మాక్ అసెంబ్లి పేరుతో వారికి వారే సభ నిర్వహించుకోవడం, తెలంగాణ ప్రజల అశయాలు,అకాంక్షలను దెబ్బతిసే విధంగా ఉన్నందున్న ఆ విషయం పై ప్రభుత్వం,స్పికర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటిలు ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం అని, పేదవాడికి అవసరమైన ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు,సన్నబియ్యం, మహిళ సంఘాలకు వడ్డిలేని ఋణాలు, మహిళ సంఘాలకు బస్సులు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు,మహిళలకు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వంలో పునాది వేసాం అన్నారు.కులాల పేరిట విభజించి లోన్లు ఇస్తా అని చెప్పి గత పదేళ్ళు ప్రజలను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది, కెసిఆర్ దని ఆయన అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని చేసిన ప్రజలు నమ్మే పరిస్థిలో లేరు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని గోపిరెడ్డి కోరారు.

# మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమే.



**సదాశివపేట :** బైపాస్ రోడ్డు ప్రయాణంలో ప్రజలు ఎంత నరకయాతన అనుభవిస్తున్నారో ప్రయాణికులకు ప్రజలకు తెలుసు. మా ఎమ్మెల్యే ఆరాటం హెచ్ఎండిఏ నాన్స్ ప్రకారం బైపాస్ రోడ్డు విస్తీరణ ఉండాలి.కూల్చాడు గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడితే విడ్డూరంగా ఉంది... 50 ఫీట్ల రోడ్డుతో ఎవ్వరికి ఉపయోగం...మాటలు నరకడం ఆపి రోడ్డు గుంతలను పూడ్చాలి... మీ ప్రయోజనాలకోసం ప్రజలను ప్రజలను ఎందుకు డైవర్ట్ చేస్తున్నారు.ముగ్గురు సీఎం లు మారిన రాజీవ్ పార్క్ ఎందుకు బాగు చేయలేదు... ?సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే అసలు ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నంలా కనిపిస్తున్నాయి అని మాజీ సిడిసి చైర్మన్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి అన్నారు. బైపాస్ రోడ్డు విషయంలో మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ శ్రేణులు తిప్పికొట్టారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి, రామప్ప, కౌన్సిలర్ లు పొన్న రాజేందర్ రెడ్డి, శ్రీకాంత్ మీడియా తో మాట్లాడారు.. వ్యక్తిగత విమర్శలు, అనవసర ఆరోపణలు కాకుండా సంగారెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడితే ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుంది. సంగారెడ్డి బైపాస్ రోడ్డుపై ప్రతిరోజూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు మాజీ ఎమ్మెల్యేకు తెలియవా? గుంతలు, ట్రాఫిక్ సమస్యలు, నెమ్మదిగా సాగుతున్న పనులతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బైపాస్ రోడ్డు పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించాలన్నదే ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్. 50 అడుగుల రోడ్డుతో సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందా? లేక భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని 80 అడుగుల రోడ్డుతో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలా? అనేది ప్రజలే ఆలోచించాలి. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టంగా చెబుతున్నది ఒక్కటే ప్రజలకు ఉపయోగపడే విధంగా రోడ్డు నిర్మాణం జరగాలి. భవిష్యత్‌లో మళ్లీ రోడ్డు విస్తరణ అవసరం రాకుండా ఇప్పుడే సరైన ప్రణాళికతో పని పూర్తి చేయాలి. ఇక రోడ్డు పనుల నాణ్యతపై, పనులు ఎందుకు నెమ్మదిగా జరుగుతున్నాయి? గడువులోగా ఎందుకు పూర్తి చేయడం లేదు? ప్రజలకు వివరించాలి... మొన్న సీఎం వచ్చినపుడు ఐబీ ఆవరణలో రోడ్డు పనుల కోసం గోడలు కూల్చినప్పుడు, ఆగమేఘాల మీద పనులు చేపట్టినప్పుడు ప్రజల ప్రయోజనాల గురించి ఆలోచించలేదా? ఇప్పుడు అభివృద్ధి పనుల విషయంలో మాత్రమే విమర్శలు చేయడం ఎందుకు? అభివృద్ధి కోసం అవసరమైన చోట రోడ్డు విస్తరణ, ప్రభుత్వ ఆస్తుల మార్పులు, నిర్మాణ పనులు చేపట్టాల్సి వస్తే వాటిని నిబంధనల ప్రకారం పూర్తి చేయడం ముఖ్యం. ఎవరు చేసినా ఇదే ప్రమాణం ఉండాలి. ఎన్నికల సమయంలో సంగారెడ్డి పట్టణంలోని ప్రతి వార్డుకు 8.కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు ఇస్తామని ఇచ్చిన హామీల పరిస్థితి ఏమిటి? ఇటీవల ముఖ్యమంత్రి సంగారెడ్డికి వచ్చిన సమయంలో పట్టణానికి కొత్తగా ఎంత నిధులు మంజూరు చేశారు? ప్రజలకు ముందుగా ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. రాజీవ్ పార్క్ అభివృద్ధి విషయంలో కూడా సంవత్సరాలుగా ముగ్గురు సీఎం లు మారిన ఒక పార్కును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ఇంత కాలం ఎందుకు పడుతోంది? గతంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కృషితో పట్టణ అభివృద్ధికి 50కోట్ల నిధులు తీసుకువచ్చి పార్టీలకు అతీతంగా వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. సంగారెడ్డి ప్రజలకు కావాల్సింది రాజకీయ విమర్శలు కాదు -- అభివృద్ధి. మాటలు కాదు --- పనులు. హామీలు కాదు --- నిధులు. ప్రచారం కాదు --- నాణ్యమైన రోడ్లు. రోడ్డు పనులు వేగంగా పూర్తి చేయాలి. నాణ్యత ప్రమాణాలు పాటించాలి. ప్రస్తుతం ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలి. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. ప్రజల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని 80 అడుగుల రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలి. ప్రజలను తప్పుదోవ పట్టించే మాటలు కాదు... ప్రజలకు ఉపయోగపడే పనులపై చర్చ జరగాలి. అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పై అనవసర ఆరోపణలు చేయడం మానుకుని, ప్రజల అసలు సమస్యలపై దృష్టి పెట్టాలి. సంగారెడ్డి ప్రజలుబ అమాయకులు కాదు. ఎవరు ఏం చేస్తున్నారు, ఎవరు ఏం మాట్లాడుతున్నారు, ఎవరి హయాంలో ఏ పని జరిగింది అన్నది ప్రజలకు తెలుసు. కార్యక్రమంలో మాజీ జఐజ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ లు ,లాడే మల్లేశం, నవీన్, సురేష్, కసిని శ్రీకాంత్, విఠల్, వజిత్ తదితరులు ఉన్నారు.

## ఆదిలాబాద్ పూజల పేరుతో మోసాలకు పాల్పడుతున్న నకిలీ బాబా దంపతుల అరెస్ట్!

**ఆదిలాబాద్ బ్లాక్ మ్యాజిక్ తొలగిస్తానని భయపెట్టి డబ్బులు వసూలు చేసిన నకిలీ బాబా దంపతులను అరెస్ట్ చేసిన ఆదిలాబాద్ పోలీసులు. వివరాలు వెల్లడించిన డీఎస్పీ జీవన్ రెడ్డి.**



**ఆదిలాబాద్ :-** ఆదిలాబాద్ జిల్లా పూజలు చేస్తే కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మించి, బ్లాక్ మ్యాజిక్ తొలగించకపోతే కుటుంబ సభ్యుల్లో ఒకరు చనిపోతారని భయపెట్టి డబ్బులు వసూలు చేసిన భార్యాభర్తలను అరెస్టు చేశారు ఆదిలాబాద్ పోలీసులు.. డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు సలీం సయ్యద్ పూజల ద్వారా కుటుంబ సమస్యలు పరిష్కరిస్తానని బాధితుడిని నమ్మించి ఇంటి వద్ద పూజలు నిర్వహించాడు. అనంతరం బంగారం, వెండి కొనుగోలు చేయించి, మరిన్ని పూజా సామగ్రి అవసరమని చెప్పి మహారాష్ట్రలోని యవత్మాల్‌కు తీసుకువెళ్లి అక్కడ భస్మం తదితర పూజా సామగ్రి పేరుతో రూ.81,600 చెల్లింపజేశాడు. అనంతరం మరో రూ.1.32 లక్షలు అవసరమని, పూజలు చేయకపోతే కుటుంబ సభ్యుడి ప్రాణానికి ప్రమాదం జరుగుతుందని భయపెట్టినట్టు తెలిపారు. నిందితుల మాటలపై అనుమానం వచ్చిన బాధితుడు పోలీసులను ఆశ్రయించగా, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు.. మూఢనమ్మకాలను ఆసరాగా చేసుకుని ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి సూచించారు. నిందితులు సలీం సయ్యద్ ఏ సలీం బషీర్ సయ్యద్, ( 40) ం/శీ బషీర్, పెద్బాగ్ గ్రామం, వడ్వా తాలూకా, సంగ్లీ జిల్లా, మహారాష్ట్ర.ూ2) సయ్యద్ షమా, ( 46) ఒ/శీ సలీం, పెద్బాగ్ గ్రామం, వడ్వా తాలూకా, సంగ్లీ జిల్లా, మహారాష్ట్ర. ప్రజలు మూఢనమ్మకాలను విశ్వసించవద్దని ఆదిలాబాద్ డిఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో మావలా సీఐ బి డి ప్రేమ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.

## ఆసిఫాబాద్ మండల సర్పంచులతో ఆత్రం సుగుణక్క సమావేశం

**గ్రామాల అభివృద్ధి, సర్పంచుల సమస్యలపై చర్చ**

**ఆదిలాబాద్ :-** ఆసిఫాబాద్ జిల్లా మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులతో డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇంచార్జి శ్యాంనాయక్ బుధవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతుల కల్పన, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు తదితర అభివృద్ధి అంశాలపై సర్పంచులతో చర్చించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు, సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

